# విజయ(ం)

రచన :
జమ్ములమడక సీతామహలక్ష్మి

క్రష్టమో! సుఖమో! కట్టుకుంతర్వాత కాలతం తేమట్టుకు కనబడకుండా కదలిపోతుందా; దేవుడిచ్చిన ఆయుర్దాయం సరీగ్గా వుండాలి గాని! వెనుకటికి ఎవరో అన్నారుట్లెండి "ఆలికి అన్నంపెట్టటం—ఊరికి ఉపకారంచెయ్యటం" అని. తన భార్యను తను పోషించుకోటం పరాయిమేలుకా? తన సర్వస్వానికేగా! ఒకరి ఆత్మ మరొకరి ఆత్మకు అనుసంధించి, ఒకరిహృదయం మరొకరి హృదయానికి ముడిపెట్టి, ఒకరి మనస్సు మరొకరి మనస్సుకి లయగాజేసి తుట్టతుదకు ఇద్దరి జీవితాలు పెనవైచుకుని సంసారంలో నిత్యమూ సుఖం అనుభవించినందుకు ప్రతిఫలం? మగనితోబాటుగా కష్టసుఖాలు తనవిగా భావించి, సమంగాపంచుకుని, పెన్మోముతో భవాంబుధిని ఈదుతున్నందుకు ఫలం? పోషించి రక్షించటమే! అదే భార్యపట్ల భర్త కర్తవ్యం. అలా అందరూ చేస్తూన్నారా అనేదే ప్రశ్న?

* * *

అది ఒక మహాపట్టణం. అందులో ఒక పెద్దమేడ. దానిచుట్టూ వృక్షావళి నిండియున్నది. ఆ తరూచ్ఛాయలలో తీరికగాకూర్చుని వేసంగి శలవులు గనుక "ప్రేమ కథలు" చదువుతూన్నాడు జయంత్. జయం ముంగురులు మందమారుతాన్కి, కళ్ళకు అడ్డు తగులుతూంటే తను చదువుతూన్న ఘట్టంలోని సారాంశమంతా ఒక్కసారిగా తఫీమని ఆపివెయ్యమంటే ఎంత ఆగ్రహం వస్తుందో అంత విసుగుదలతో ఒకచేత్తో పైకెగదువ్వుకుంటూ ఆనందంతో చదువుతున్నాడు. ఇంతలో..........."ఏమండోయ్! వెంకాయమ్మత్తయ్యగారూ..." అనేఅరుపు వినవచ్చింది.

అంతలో ఆగి చెట్లసందుగా వస్తూన్న ఓ, అమ్మాయిని చూచి "ఎవరు? విజయం?" అన్నాడు అమాయకంగా.

"ఎవరు జయం?" అనగల్గింది.

"ఆ! నేనే! విజయా రా! ఇలారా?"

"మీ అమ్మగా రింట్లో లేరా!!"


"ఎందుకూ?"

"మాఅమ్మ అప్పడాలకర్ర తెమ్మంటేను"

"లేదు దుర్గగుడిలో హరికథ అట, అందరూ వెళ్ళారు."

"ఏముందీ! ఏ ఋషిసత్తముడో వచ్చి, నిన్ను అమాంతంగా "శీఘ్రమేవ వివాహప్రాప్తిరస్తు!" అని దీవించిపోతే నువ్వు అనుకున్నపని తేలికగా అయి వూరుకుంటుంది. అంతే" అంది హేళనగా.

"అయితే వివాహం చేసికుంటే సాంసారికానందాలు చవిచూడవచ్చునన్నమాట — అంతేనా...!?




"ఏమిటే చదువుతున్నావుఏకాంతంగా?"

"అదేచూస్తూన్నాను. ఏకాంతంబాగుండలేదని, ఆ లోటు తీర్చగలిగావు. విజయా! అవునుగానీ, ఈకథలో చూచావ్, సాంసారికానందాన్ని, ఎంత రమ్యంగా రచియించాడో రచయిత. 'రచన'అంటే అలావుండాలి. ఒక ప్రత్యేక విషయానికి ప్రాధాన్యతనిస్తో, క్లుప్తంలో కమ్మదనాన్ని కల్గించితేగాని, చదువరులకు అంతగా రుచించదు. సరేగానీ, విజయా! సాంసారి కానందం చాలా గొప్పది అనుకుంటూ! అది చవిచూడాలంటే ఎలాగబ్బా!"

"సుఖాలేగాదు సుమా! కష్టాలుగూడా" అంది చిరునగవు వొలకపోస్తో.

"దానికేంలే! మనతాలూకు బోలెడంత ఆస్తివుంది. అంతదాకా రానీనుగా..."

"గీతలోవుంటే తప్పతాయా?"

"మహచక్కగా! చాతకాకపోతే సరి! అదిసరే! నాకిప్పుడు త్వరగా పిల్లనెవరిస్తారా అని. పోనీ మనమిద్దరం......ఏమంటావు? విజయా?"

"చాల్లెద్దూ! సమయానికి ఎవరంటే వారేనా ఏమిటే? ఎవరన్నా వింటే నవ్విపో

తారు సుమా! తెలుసా...” అంటూ అతని చెంపమీద • లెంపకాయ తగిలించి మరీ పారిపోయింది విజయ.

“ఛీ! ఎందుకొచ్చినట్లు? ఎందుకు పోయినట్లు? వచ్చిందయ్యా! పోనీ! ఆ సుఖమేమిటో కొంచెం చూపెట్టి పోకూడదూ? వచ్చి మరీ పిచ్చ నెక్కవచేసిపోయింది కాని... ఇంతలో దానిపుట్టెం మునిగిపోతుంది...?” విసుక్కుంటో పుస్తకాన్ని మూసివేసి ఇంట్లోకి పోయాడు జయం.

జయం ఒక గొప్పధనికుని ఏకైకపుత్రుడు. కడు గారాబంగా పెరిగి, ఇరువదిరెండేళ్ళ ప్రాయముగలవాడయ్యాడు. ఉన్నత విద్య నభ్యసిస్తున్నాడు. నలుపు శరీరం అయినా చూడ సొంపుగా వుంటాడు.

విజయకూడా ఒక అమాయక ధనికుని ఏకైక గారాబాలపట్టి. కొద్దిపాటి అక్షరజ్ఞానంగూడా వుంది. ఆమె గాత్రమాధుర్యానికి శిలలే ప్రవహిస్తాయి. పదునారేండ్ల ప్రాయం. లొట్టలు వేయించే యౌవ్వనం, కోయిల కంఠం, కిన్నెర స్వరం.

* * *


“చిత్రగుప్త”

చందా వివరములు

1 సంవత్సరానికి ... 4-8-0

6 నెలలకు ... 2-4-0

విడి ప్రతి 3 అణాలు.

6 నెలలకన్న తక్కువచందా అంగీకరించబడదు

చిత్రగుప్త ఆఫీసు,

సౌకారుపేట :: మద్రాసు-1.


ఆనాడు చెట్టుక్రింద జరిగిన ఆ సంఘటన తదుపరి జయానికి విజయంమీద ప్రేమ అంకురించింది. వారిద్దరిమధ్యా ఇదివరకు నుంచీ పెరుగుతూన్న చనువు ప్రేమగామారి అదే పెరిగి వల్లమాలని వృక్షమయింది. పండి పాకాన్కివచ్చింది. సమయానికి సద్వినియోగం జేసికోకుంటే ఎండి బెండయ్యేటట్లుంది. తన యీకోర్కె తన తల్లిదండ్రుల ముందర వెల్లడించటం, వారు తగినప్రయత్నంమీద వుండటంకూడా జరుగుతూంది. వధూవరులిద్దరూ చిలకా గోరింకల్లాంటివారు. ఇద్దరూ ఆస్తిపరులు. ఏకకులస్థులు. ఆక్షేపణలు ఏమీ లేవుగా. ఇంకేం? మరుపక్షానికే విజయ మెళ్ళో కాయవ్యామోహ మనియెడి ముడి బిగించాడు జయం. అగ్నిసాక్షిగా వివాహమయింది.

జయం-విజయంలు నీరు పాలులా వున్నారు. రెండేళ్ళు సుఖంగా దొర్లాయి. చక్కగా ఆప్యాయంగా సంసారసుఖాల్ని అనుభవిస్తోన్నారు. తత్ఫలితంగా విజయ ఇప్పుడు ఐదోమాసం గర్భవతి!

విజయంకు ఐదోమాసం నిండకముందే పురిటికని పుట్టినింటికివెళ్ళింది. జయం తప్పనిసరిగా పంపాడు. ప్రాణాలన్నీ విజయమీదనే ముడుపుగట్టాడు. ఏకాకి. జీవితాన్ని గడపటం దుస్సాధ్యంగా వుంది. జయం జయంగా లేడు. మనస్సు మారిపోయింది. వారానికి రెండు మూడు జాబులు వ్రాస్తున్నాడు అత్తవారింటికి. ఆతురత్వతో ఈగండం గడిచి తనభార్య బయటపడుతుందా పడదా? అనుమానాలతో అవసరంవినా కృశించిపోతున్నాడు. కేవలం వలపులు నలిపివేయటానికి కాకుంటే అప్పుడే ఈ గర్భిణీ ఎందుకొచ్చినట్లు? తొలికాన్పుతో సాంసారికసుఖం కొంతవరకు సన్నగిలిపోతాయిగా? ఎలాగా...” అని పురుషుడై పుట్టినందులకు లోలోపల ఖేదమొందుతూన్నాడు.

పుట్టింటివద్ద విజయకూడా తనభర్త క్షేమసమాచారాలు అహర్నిశలూ ఆరాధిస్తూనే వున్నది. తనభర్త ఏకాంతంగా ఎలా వుండగల్గుతూన్నాడో హోటలులో తిండి సరిపడిందో లేదో అని చింతిస్తూనే వున్నది. తన వివాహానికి పూర్వం చెట్టుక్రింద తను అన్నటువంటి “పోనీ! విజయా! మనమిద్దరం...” మాటలున్నూ దానికి బదులుగా “ఎవరు కనబడితే వాళ్ళేనా?” ఆమెయిచ్చిన ప్రత్యుత్తరమూ ఓమారు జ్ఞప్తికితెచ్చుకుంది. దాన్నిబట్టి తనభర్త మనోనిబ్బరం లేనివాడనీ, కామవాంఛని అరికట్టలేని స్వభావమనీ, పొరబాటున కామాతురతతో దేని వలలోనైనా పడితే తన గతేంగాను?” పరిపరివిధాలుగా ఆలోచిస్తో తన భావి జీవితభారం భగవంతునిపై మోపింది.

* * *

కాలం సాగుతూనేవుంది. మామూలుగా నూతన దంపతులమధ్య ఇలాంటి సందిగ్ధావస్థలలో ఎలాంటి విషమ పరిస్థితులు పరిణమిస్తాయో అలాంటివే బుజావైనయి. జయం-విజయాలమధ్య విజయ అనుమానించినట్లే జయం పరస్త్రీ లోలుడవటానికి ఎంతో కాలం తీసుకోలేదు. మూడుమాసాలకుపైగా పరకాంత అధరామృతాన్ని ఆశించి చవిచూచాడు. బక్కచిక్కి ప్రాణమాత్రావశిష్టుడయ్యాడు. మూడుమాసాలలో తన యావదాస్తిలో మూడువంతులకు పైగా హారతులిప్పించింది వేశ్య సరోజిని. జయం మంచమెక్కాడు. కాసిని అన్ని నీళ్ళుఅయినా గొంతుకలో పోసే ఆసరాలేదు. సరోజిని ఇతని ముఖమైనా చూడటం పూర్తిగా మానేసింది. వేశ్యగాదూ మరి!

ఇంతలో ఒక శుభవార్త. విజయ ఒక చక్కని మగశిశువుకుజన్మయిచ్చింది, వెంటనే టెలిగ్రాంద్వారా జయానికి తెలియజేసారు. జయం చాలా చిన్నపోయాడు. దుఃఖమూ వచ్చింది. సంతోషమూ వచ్చింది. రెండు బాష్పకణాలుమాత్రం రాల్చగల్గాడు. తన దుస్థితిని ఎవరికైతే తను తీరనిద్రోహం చేసాడో ఆమె కెలా తెలియపర్చగలడు? తనకూ ఒకపుత్రుడు పుట్టాడని తన ఆనందాన్ని ఆమె కెలా ఎరుకచేయగలడు? తను చేసిన నీచాతి

నీచ అవినీతిచర్యను భార్యవద్ద ఎలా మరుగు పరచటం? ఆరోజున చెట్టుక్రింద తన భార్య "సంసారంలో సుఖాలేగాదు కష్టాలుగూడా వుంటాయి" అన్నమాటలు గుర్తుకొచ్చాయి. ఆహా! స్త్రీబుద్ధి ఎంతదూరం ప్రయాణం చేస్తుంది? ఎంత భావిని పరకాయిస్తుంది? తనువెళ్ళి విజయకు అగుపించటంకంటె మరణమే శరణ్యం అనుకోసాగాడు. ఛీ! అది మగతనమున్న మగవాడు చేసేపనేనా? పోనీ ఈ అత్యల్పవిషయాన్ని తనభార్యకు ఎరుక జేస్తే ఆమె సత్కరిస్తుందా? తిరస్కరిస్తుందా? అనే సందిగ్ధ వ్యామోహబుధిలో పల్టీలు కొడుతూన్నాడు జయం. కొంతవడికి తెప్పరిల్లి "ఛీ! ఎంతమాటనుకున్నాను. నా భార్య నన్నెన్నాటికీ తిరస్కరించదు, ఆమె సుగుణవతి. అనుకూలవతి. భర్తానుగుణ్యవతి. ఏమైనా సరి! ఆమె నన్ను నిందించినా సరి! నీరాజనమెత్తినా సరి! నా యీ విషమపరిస్థితిని ఆమెకు తెలియజేస్తాను. ఏం? నా భార్యకోసం, నా పుత్రునికోసం నే చేసింది తప్పయినా సరి; నేనెంతపనికైనా సాహసిస్తాను" అనే ఒక అంతిమ నిర్ధారణతో విజయకు "నేను చాలా ప్రమాదమైన జబ్బులో వున్నాను. వెంటనే రావలెను......" అని మరు టెలిగ్రాం యిచ్చాడు.

ఈ భీకర దారుణదుర్వార్త వినటంతోనే విజయ యావజ్జీవాలూ క్రుంగాయనటంలో అతిశయోక్తి ఏమీలేదు. తదవుగా తన మాంగల్యాన్ని చూచుకుంది. మరికొంతకాలం తన మెడలో దానికి స్థానమున్నదో లేదో నని తపనిసరిగా పురిటి పదిరోజులూ వెళ్ళబుచ్చి ఆ మరునాడే విజయ, ఆమెతండ్రీ కలసి వచ్చారు. గుమ్మంలో కాలుపెట్టి చూచి మంచంమీద నిర్జీవ శిలాప్రతిమలా పడివున్న జయాన్ని చూచి బావురుమని అతని పాదాల మీద పడింది. ఒక్కుమ్మడిగా వాపోయింది. కొంతవడికి ఆమెను సముదాయించి జయం మెల్లగా ఆమె కురులను నిమురుతో...

"విజయా నన్ను చూస్తూంటే నీకు భయం వేస్తుందా?" అన్నాడు మెల్లగా.

"....................."

"ఇదిగో! ఇలాచూడు. మరేంభయంలేదు. చాలావరకు తగ్గిపోయింది. ఇంక కొద్దిరోజుల్లోనే నీవూ నేనూ సుఖంగా..."

"మీకింత యిదిగావుంటే నాకా పాటి కబురు ఐనా చెయ్యలేదేమండి?"

"నువ్వు మరీ దిగులు పడిపోతావని..."

"అయితే మందెవరిస్తున్నారు?"

"ఆచార్లగారు. ఇంక నాలుగైదురోజుల్లో తగ్గుతుందన్నారుగా...?"

"ఇదిగో మన పాపా! మన ప్రేమఫలం చూచారా?"

"ఆ! అంతా నీపోలికే!" అంటో ఖేదపడ్డాడు.

"అంతా నీపోలికే అనకపోతే మనపోలికే అని అనలేరా?" అంటూ వెళ్ళి భర్తకు మందూ, పళ్ళరసం అవీ తీసుకొచ్చి ఇచ్చింది.

ఒక నెలరోజులు గడిచినయ్, జయానికి పూర్తి ఆరోగ్యం చేకూరింది. తన యౌవన వయస్సులో యధాస్థానాన్ని ఆక్రమించాడు.

ఆరోజు కాఫీ త్రాగుతూంటే భర్తతో అంది ఆప్యాయంగా.

"ఏమోనండీ! ఈమాత్రంగా పసుపూ, కుంకుమా ఇంకా నిలుపుతారనుకోలేదు. అంతా భగవంతుని కృపాకటాక్షము."

# ప్రకృతిలో వికృతి

బాలకవి: పి. వి. యస్. శాస్త్రి

★

గానమాధురిగల్గి - మానవుల మెప్పించు
పికరాజ! నీమేను - అకట! నల్లగనుండె
యేలనో యీప్రకృతీ!
యెందుకో యీవికృతీ!

చీకటిని బరిమార్చి - లోకమున జ్యోతియై
కుముదమిత్రా! కళం - కమునీకుగల్గెనా
॥యేలనో॥

రత్నగర్భుండవై - రమకుజనకుండవౌ
సంద్రుడా! నీలోని - జలము లవణంబేమి
॥యేలనో॥

నీరక్షీరమ్ములను - వేరుపరచుబుద్ధి!
అందమ్ముగల హంస - మందగమనమునీకు
॥యేలనో॥

దేవతార్చనసేయు - పూవుమందారమునకు
అరుణవర్ణముగలదు - పరిమళమ్ము హుళక్కి
॥యేలనో॥

కడవపాలను చల్ల - కణము వేసిన భాతి
ప్రకృతిలో ధాత - వికృతిని కల్పించె
యేలనో యీప్రకృతీ!
యెందుకో యీవికృతీ!

---

"అవునుగానీ చివరకు నీప్రేమే నన్ను జయించింది విజయా!"

"మీరుమట్టుకు జయించలేదూ?"

"దేన్ని?"

"మృత్యువును...!"

"అవును విజయా!" అంటో తన బాహువుల్లోకి లాక్కున్నాడు జయం విజయాన్ని.

